

# కాబోయే భార్య నేర్పిన గుణపాఠం

దీపావళి కథల పోటీలో

**మూడవ బహుమతి పొందిన కథ**

"అమ్మాయ్, రాధా! ఏం చేస్తున్నావమ్మా? అతనొచ్చే వేళయింది దబ్బున తయారుకా."

తల్లిమాటలు స్పష్టంగా వినబడుతున్నా విన నట్టే ఊరుకుంది రాధ. ఆమె మనసులో రక రకాల ఆలోచనలు పరుగెడుతున్నాయి.

ప్రకాశం వస్తాడీరోజు. సాయంకాలం అయిదు గంటలకు అతనితో షికారు వెళ్లడానికి నిశ్చయించు కుంది తను. తనతండ్రి అతన్ని ఆహ్వానించడానికోసం ముందుగదిలోనే కూర్చున్నారు. తల్లి కాఫీ—ఫల హారాలు తయారుచేస్తోంది. ఇంత హడావిడి దేని కంటే, ప్రకాశం వాళ్లకు కాబోయే అల్లుడుకదూ! పాపం! వాళ్లిద్దరికీ ఎంత సంతోషం! ఎంత ఉత్సా హం అతనువస్తే? చిత్రమేమిటోగాని తనకు మాత్రం ఎలాంటి ఆదుర్దాగాని ఉత్సాహంగాని లేదు. ఘాటికిబదులు ఏదో ఒకరకమైన ఆవేదన, భయం కలుగుతున్నాయి.

ప్రకాశం చాలా అందంగా వుంటాడు. ఎం. ఏ. ఫస్ట్‌క్లాసులో ప్యాసయ్యాడు. అలాంటివాడు తనను పెళ్లిచేసుకోవడానికి ఎలా ఒప్పుకున్నాడు? తన గురించి అతనికి ఏమీ తెలియదే....? తనను చూసీ చూడడంతోటే పెళ్లిచేసుకోవడానికి ఒప్పుకున్నా డంటే?

ఏం తనమాత్రం ఒప్పుకోలేదా? అతన్ని గురించి తనకేమీ తెలియదే!

ఒక విధంగాచూస్తే పూర్వకాలపు పద్ధతి కీ దీనికీ తేడా ఏముంది గనుక? అయినా అతనింత వరకూ 'ప్రేమ' పిచ్చిలో పడలేదని నమ్మకమేమిటి? తను మాత్రం ఇంతవరకూ ఎవరి ప్రేమలోనూ పడలేదు. దాని గురించి తనకేమీ తెలియదు కూడాను. అలాంటప్పుడు చదువుకున్నవాడూ, అందగాడూ, మునుముందు అధికారహోదాలోకి వెళ్లేవాడూ అయిన వరుడుకాబట్టి ఒప్పుకోవ డానికి అభ్యంతరమేమీ కనబడలేదు తనకు.

నిజమే! అతన్ని పెళ్లాడి, సుఖంగా జీవించడాని కంటే కావల్సిందేమిటి? .... కాని .... తనను గురించి అతని ఊహలెలా వున్నాయో? సాయంకాలం అన్నీ తెలిసిపోతాయిగా! అయితే షికారు వెళ్లినప్పుడు అతనితో ఏం మాట్లాడాలి? ఎలా మాట్లాడాలి? ప్రేమగా, తియ్యగా పలుగు మాటలాడితే చాలా? ....మిమ్మల్ని నిజంగా ప్రేమిస్తున్నానంటే! .... "ఇలాంటివి .... లేకపోతే అతను చెప్పినవల్లా విని మెదలకుండా ఊరుకోవాలా?.... అతను ఏమాత్రం మాట్లాడుతూ హద్దుమీరి ప్రవర్తిస్తేనో? అప్పుడేం చేయాలి? కాబోయే భర్త కాబట్టి అతనికా అధికారం వుందేమో! ఉహు! ఏమైనాసరే. అతనికి అలాంటి అవకాశమే కలగనివ్వకూడదు. అతని స్వభా వం ఎలాంటిదో పరీక్షచేసి చూడాలి. కాని ఆ అవకా శం తనకు లభిస్తుందా?...."

రాధ ఇంకా ఆలోచిస్తూనేవుంది. బయట ఎవరోవచ్చిన అలికిడైంది. చీర కుచ్చెళ్లు సర్దుకుంటూమని బీరువా అద్దం దగ్గరకువెళ్లి తన ప్రతిబింబం చూసుకోసాగింది.

తను అందని సౌందర్యరాశేమీ కాదు. కాస్తోకూస్తో అందంగానే వుందిగాని ఇంకా కాస్తసన్నగా నాజూకుగా వుంటే బాగుండేది. అయినా ఫరవాలేదు. ఉన్న

61 వ పేజీ చూడండి

డా. సుబ్బలక్ష్మి

అందమే చాలు. అత్యాశకు పోగూడదు. ఎలాగూ వరుడు లభించాడు. ఇకదేనికీ చింత?......

"రాధా! ప్రకాశంవచ్చాడు." తల్లి గదిలోకి వచ్చిఅంది, "పద బయటికివెళ్ళి అతన్ని పలకరించు. నీకు నేర్పాలా ఏమిటి? నువ్వు మాట్లాడుతూ వుంటె నేను కాఫీలూ అవీ పట్టుకొస్తాను.... అది సరేగాని మొన్న చేయించిన నెక్లెస్ ఎందుకు పెట్టుకో లేదు? పోనీ ఆ చంద్రహారమన్నా వేసుకోలేక పోయావా?"

"అవేమీ ఇప్పుడు అక్కర్లేదమ్మా!"

"అవునులే. ఎంతయినా చదువుకున్నదానివి కదూ? నా మాటలు నీకు రుచిస్తాయి?.. ఊఁ.... త్వరగాపద, కాస్త ఇదిగా మాట్లాడు, తెలిసిందా?"

"అదంతా నాకు తెలుసులేమ్మా! నాగురించి నువ్వేమీ బెంగపడకు." అని నవ్వుతూ గదిలోంచి బయటికి నడచింది రాధ.

కూతురివైపు ప్రేమపూర్వకంగా చూస్తూ వంటింట్లోకి వెళ్ళింది తల్లి.

రాధ, ప్రకాశంకూర్చున్న గదిలోకి ఒకసారి తొంగి చూసి, మళ్ళీ ఎందుకో గుమ్మందగ్గరే నిలబడి పోయింది. తండ్రి అతనితో ప్రపంచరాజకీయా లనుగురించి మాట్లాడుతున్నాడు.

ప్రకాశానికి ఆ మాటలు ఇష్టం లేనట్టుంది విధిలేక వింటున్నట్టు నటిస్తూ కుర్చీలో అటూ ఇటూ కదుల్తున్నాడు. అతని అవస్థచూసి రాధకు నవ్వాగలేదు.

'ఎంతచక్కగా డ్రెస్ చేసుకువచ్చాడో!' అను కుంది మనసులో.

ఇప్పుడు తానేంచేయాలి? 'నమస్తే' అనేసి ఊరికే కూర్చోవాలా? లేక చొరవగా ఇతర విషయా లను గురించి మాట్లాడడం మొదలెట్టాలా?

ఆలోచనలోపడిన రాధకు తండ్రి మాటలు ఇక తను గదిలోకిరాక తప్పదన్నట్లు హెచ్చరించాయి.

గాజుల చప్పుడువిని గుమ్మంవేపు తిరిగిన రామ య్యగారు అక్కడ కూతురు నిలబడివుండడం చూశారు. వెంటనే ప్రకాశంతో.

"అదుగో, అమ్మాయి వచ్చేసింది!" అన్నారు నవ్వుతూ.

మెల్లిగా అడుగుపెట్టింది గదిలోకి. ప్రకాశం వెంటనే లేచి నమస్కారం చేశాడు. అతనిమొహం కొద్దిగా ఎర్రబారింది. చిరునవ్వుతో చిరుసిగ్గు తొంగిచూసింది.

రాధ ధైర్యం తెచ్చుకుని తనుకూడా ప్రతినమ స్కారంచేసి, దగ్గరలోవున్న కుర్చీలో కూర్చుంది.

ప్రకాశం ఒకటి రెండుసార్లు ఆమెను చూడ డానికి ప్రయత్నించాడు. కొన్నిక్షణాలు నిశ్శబ్దంగా గడచిపోయాయి. రాధకు ఏం చేయాలో తోచలేదు ఒక్కక్షణం. అందుకని తండ్రితో, "టిఫిన్ పట్రానా నాన్నగారూ?" అని అడిగింది. లేచి, ప్రకాశంవైపు కంటిచివరినుంచి ఒక్కచూపు విసిరి లోపలికి వెళ్ళింది.

"అమ్మా, టిఫిన్ ప్లేట్లు ఇటియ్యి. నేను పట్టుకెళ్తాను." అంది.

"మళ్ళీ నువ్వెందుకు వచ్చావమ్మా? నేను పట్టు

# కాబోయే భార్యనేర్పిన గుణపాఠం

33-వ పేజీ తరువాయి

కొస్తాగాని నువ్వునడ."

పాపం! తల్లికెంత ఆతురతో! తనకులేదే ఆ ఆతురత? లేకపున్నా దానిని బలవంతంగా అణచి పెట్టుకుందేమో తను!

మళ్ళీ గదిలోకి వచ్చి తన స్థానంలో కూర్చుంది రాధ.

కాఫీ—ఫలహారాలు సేవించిన తరువాత ప్రకాశం ఎలాగో ధైర్యంతెచ్చుకుని అన్నాడు:

"ఇహ బయలుదేరదామా?"

"ఊఁ!"

తల్లితో చెప్పిరావడానికని లోపలకు వెళ్ళింది రాధ.

"వీలయినంత త్వరగా వచ్చేయండి!" అంది తల్లి.

---

పాపాయి వాళ్ళ యిల్లు రైలు గేటు ప్రక్కనేఉంది. రోజూ వచ్చేరైలుకీ, వెళ్ళే రైలుకీ ఎన్నెని పెట్టెలుంటాయో లెక్కపెడుతూ ఉంటుంది పాపాయి. ఒకనాడు రైలెడుతోంది. పాపాయి లెక్క మానేసింది. "ఏం పాపా! ఇవాళ లెక్క పెట్టవా?" అన్నాడు బాబాయి. "ఊహూఁ! ఆదివారం నీకు శెలవు అన్నావ్ గా! నాకూ శెలవే."

(కృష్ణాజీ)

---

చెప్పులు తొడుక్కుని ప్రకాశంతో బయలు దేరింది రాధ. తల్లి—తండ్రుల చూపులు తనను వెన్నంటి వస్తున్నాయని ఆమెకు బాగాతెలుసు.

"ఎటు వెళదాం?" రాధను ప్రశ్నించాడు ప్రకాశం.

"మీరు ఎటు వెళదామంటె అటే." అంది.

"అయితే పార్కుకేసి వెళదామా?"

"అలాగే......"

ఇద్దరూ పార్కుకేసి బయలుదేరారు.

"రాధా!" అన్నాడు ప్రకాశం.

"ఊఁ!" అంది రాధ.

"రాధ! ఎంత అందమయిన పేరు?"

రాధ మాట్లాడలేదు. లోలోపల నవ్వుకుంది.

"మీరు కాలేజీ ఎందుకు మానేశారు?" అని అడిగాడు మళ్ళీ.

"బి. ఏ. తప్పాను. ఇంత చదువుకునిమాత్రం చేసేదేముందని మానేశాను. అంతే."

ప్రకాశానికి ఈ మాటలు నచ్చలేదని వెంటనే గ్రహించగలిగింది రాధ. అయితేనేం? ఉన్న దున్నట్టు చెప్పేయడం మంచిదికదూ!

"మీకు సంగీతం వచ్చునటగా? శాస్త్రీయ సంగీతమా?"

"కాదు. నాకు శాస్త్రీయ సంగీతమంటే ఇష్టం లేదు. లలితసంగీతమే నాకు చాలా ఇష్టం."

ఈ మాటకూడా అతనికి నచ్చలేదని తోచింది అతని మౌనంచూసి. ఇహ సంభాషణ మార్చాలనుకుని, "మిమ్మల్ని ఒక ప్రశ్న అడగవచ్చా?" అని అడిగింది.

ప్రకాశం తికమకపడడంచూసి ఆమెకు ఆనం దం కలిగింది.

"ఏమిటది? అడగండి కావాలంటె." అన్నాడు తెప్పరిల్లి.

"మరేంలేదు, నాలో ఏముందని మీరునన్ను పెళ్ళిచేసుకోడానికి ఒప్పుకున్నారు?" నెమ్మదిగా అడిగింది రాధ.

"కారణాలన్నింటినీ చెప్పమంటారా?"

"మీకు చెప్పాలనిపిస్తే......"

"మిమ్మల్ని మొట్టమొదట చూసిన క్షణంలోనే మీరే నా భాగ్యదేవత అనుకున్నాను మనసులో."

'అబ్బో! అప్పుడే కవిత్వంలోకి దిగాడే! గట్టి వాడే!' అనుకుంది మనసులో రాధ.

"ఆదెలాగ?"

"మొదటిది మీ సుకోమలమైన సౌందర్యం." అంటూ రాధవైపుకు తిరిగాడు ప్రకాశం, ఆమె చిరునవ్వు నవ్వింది.

"ఊఁ...... రెండవది?"

"రెండవదా? మిమ్మల్నిచూసిన మరుక్షణం లోనే నాలో మధుర భావాలు ఉప్పొంగాయి. దాన్నే ప్రేమ అంటారేమో!"

'ఓహో! నెమ్మదిగా ప్రేమాయణంలోకి దిగుతున్నాడే!' అని మనసులో అనుకుని "లవ్ ఎట్ ఫస్ట్‌సైట్, అనుకుంటా...." అంది.

ఆమె మాటలో కొంచెం కరుకుదనం వున్నట్టు తోచి అతనిమొహం ఎర్రబారింది. కాని పైకిమీ అనలేక బిగ్గరగా నవ్వేశాడు.

తరువాత, "మీరెందుకు నన్ను పెళ్ళిచేసు కోవడానికి ఒప్పుకున్నారు?" అని అడిగాడు.

రాధ కొంచెం జంకింది. అయినా వెంటనేధైర్యం తెచ్చుకుని.

"మీ కారణాలింకా పూర్తవలేదు. ముందు మీరు పూర్తిచేయండి. తరువాత నేను చెబుతాను." అని నవ్వింది.

"ఇప్పుడేగా చెప్పాను, మిమ్మల్ని చూసినప్పటి నుంచి "ఐ హావ్ బీన్ లవింగ్ యూ!" అని? మాతృభాషలో వివరించాలంటె కాస్త ఇబ్బందే. ఏ మంటారు?" అన్నాడు.


"అట్లయితే మా నాన్నగారి ఆస్తినిచూసి ఒప్పు కున్నమాట నిజంకాదు. కానా?"

ఈ మాట ప్రకాశం హృదయానికి సూటిగా గుచ్చుకుంటుందని రాధకుబాగా తెలుసు. అతను తికమకపడడంచూసి ఆమెకొక విధమైన సంతృప్తి

క్రొత్తరీసారేడియో

5, వోవల్ వాల్వులు 3 బ్యాండ్సు ఎ.సి.
అందమైన ఉడన్ కాబినెట్

ధర : రు. 235/-
(ఎక్సైజ్ డ్యూటీతో సహా)
సేల్సు టాక్సు అదనము.



ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు :
ఎస్. ఎస్. రేడియో & ఎలెక్ట్రికల్స్
చిక్కడపల్లి - ఫోన్ : 35414 - హైదరాబాద్ A A





"ఏవిటీ! ఇంట్లో అమృతాంజనం లేదా?

జ్వరం తగిలినట్టుందే !"

ఏమో ఎప్పుడు అవసరమొస్తుందో ఎప్పుడూ అమృతాంజనం దగ్గర వుంచుకోవటం ఉత్తమం. అమృతాంజనం యింట్లో వుందంటే మీరు నిశ్చింతగా వుండవచ్చు.




అమృతాంజన్ లిమిటెడ్
14/15 లజ్ చర్చిరోడ్డు, మద్రాసు-4
బొంబాయి-1, కలకత్తా-1, న్యూఢిల్లీ-1.

JWT-AM 1879


# కాబోయే భార్యనేర్పిన గుణపాఠం

కలిగింది. ఇప్పుడు నిజం కాస్తా బయటపడక పోతుందా?

"మీకు అలా తోచినపుడు నన్ను వివాహం చేసుకోడానికి ఎందుకు ఒప్పుకున్నారు?" అతని మాటలో కోపం ధ్వనించింది.

"దయచేసి కోపం తెచ్చుకోకండి. ఆస్తికి ఆశపడి ఒప్పుకున్నట్లయితే అందులో తప్పేమీలేదు"

రాధ మృదువుగా నవ్వింది. ప్రకాశం మౌనంగా తలవంచుకుని నడుస్తూండడం చూసి, సంభాషణను కొనసాగించే భారం తనమీదే వున్నట్టు తోచిందామెకు.

"నే నెందుకు ఒప్పుకున్నానో చెప్పమంటారా? నిజం చెప్పాలంటె మిమ్మల్ని పెళ్ళిచేసుకోక పోవడానికి కారణమేమీ కనుపించలేదు. మీరు చూడడానికి అందంగానే వున్నారు. అదీగాక ముసుముందు గొప్ప హోదాలోకి వెళ్ళనున్నారు. సంఘంలో మీకు మంచి పలుకుబడి, గౌరవం అన్నీవున్నాయి. ఇవన్నీ వున్నప్పుడు......"

ఆమె మాటలకు అంతలోనే అడ్డువస్తూ అన్నాడు ప్రకాశం.

"ఆ సంగతలా వదిలేయండి. అసలు నాగురించి మీకు ఎలాంటి భావాలున్నాయో తెలియజేస్తే చాలు.

భావాలా? తనకు తెలియదే! అసలు ప్రేమంటే ఏమిటో తనకు బొత్తిగా తెలీదు. కవులూ, నవలాకారులు వర్ణించే ఆ దివ్యప్రేమను ఎన్నడూ ఎరుగదు తను. తనలందాన్ని వెర్రిగా చూసేవాళ్ళపట్ల ఒకరకమైన ఏహ్యభావం జనించేదితప్ప ఎవరిపట్లనూ తనకు ప్రకాశం చెప్పినటువంటి మధుర భావాలు కలగలేదు.

"మీపట్ల ఆత్మీయత ఏర్పడింది నాకు."

"అంతేనా?"

"ఒకవిధమైన ఆదరణకూడాను."

"ప్రేమ?"

"ప్రేమా? అంటె? అదెలా వుంటుంది?"

చిరునవ్వు నవ్వుతూ మామూలుగానే అడిగింది రాధ. కాని ప్రకాశానికి తాను ఆశించిన జవాబు రాకపోవడంతో కాస్త నిరాశ కలిగిందనే చెప్పాలి. అయినా బయట పడిపోకూడదని కాబోలు చటుక్కున అన్నాడు :

"అయితే పద. ప్రేమంటే ఏమిటో చూపిస్తాను నీకు."

ఇంతలో పార్కులోకొచ్చేశారిద్దారూ. ఒక మూలగా చెట్లమధ్యనున్న సిమెంటు బెంచీమీద కూర్చున్నారు.

రాధ ప్రకాశంవేపు కళ్ళు పెద్దవిచేసి చూసింది. అతను కొంటెగా చిరునవ్వు నవ్వుతున్నాడు. రాధ చేతిని గబుక్కున అంది పుచ్చుకుని పైకెత్తి ఆ చేతిమీద ముద్దుపెట్టుకున్నాడు. రాధకు నవ్వాగలేదు. తమాషా అనిపించిందామెకు.

"ఇదేమిటి?" అని పకపకా నవ్వేసింది. తరువాత "ఇదేనా ప్రేమంటె?" అని మళ్ళీ నవ్వసాగింది.

ప్రకాశం తమ చుట్టుప్రక్కల ఎవరూ లేక

**పిలవడంచూసి అతను కౌగలించుకోబోయాడు.**

ఈ హఠాత్సంఘటనకు బెదరిపోయింది రాధ. అతని చొరవకు ఆశ్చర్యం కలిగిందామెకు. వెంటనే ఆమె మొహం గంభీరమైంది. ఈ అనుకోని సంఘటనను ఎలా ఎదుర్కోవాలో తెలిసిందికాదు. అతని అసభ్యకరమైన ప్రవర్తనకు బుద్ధిచెప్పాలనుకుంది.

"మీరు చూపించే ప్రేమ ఇదేఅయితే నాకక్కర్లేదు." అంది కాస్త కటువుగా.

"అయితే మరి నా ప్రేమను ఎలా వ్యక్తం చేయమంటావ్?"

"ప్రేమట! ప్రేమ! ఎక్కడినుంచి పుట్టుకొచ్చిందండీ ప్రేమ? ఈ సినిమా ప్రేమ నాకు గిట్టదు."

"అట్లయితే నీకెలాంటి ప్రేమ కావాలో చెప్పు రాధా? నీమీద నిజంగా ప్రేమవుంది నాకు. నా సర్వస్వం నీకోసం ధారపోయడానికి సిద్ధంగావున్నాను."

ప్రకాశం 'మీరు' నుంచి 'నువ్వు'లోకి దిగిన విషయం మాటల సందడిలో గమనించని రాధకు ఇప్పుడా విషయం స్ఫురించి, "ఇప్పుడేఇంత అధికారమా?" అనుకుంది.

"ఇంతసేపూ 'మీరు' అని సంబోధించి, ఇప్పుడు 'నువ్వు'లోకి దిగారే?" అని ప్రశ్నించింది.

"మంచి ప్రశ్నే! నా కాబోయే భార్యను 'మీరు' అని పిలవడం ఏం బాగుంటుంది?"

"అహా...... అదికాదు, ఇంతటి అధికారం అప్పుడే ఎలా వచ్చింది?" అని అడుగుతున్నాను.

"అది నీమీదున్న ప్రేమవల్ల వచ్చిన అధికారం."

"అయినా మీరింత రొమాంటిక్‌గా వుంటారని నే ననుకోలేదుకొండి. అదీకాక, ముక్కూమొహం ఎరగని అమ్మాయితో ఇంత చొరవగానూ, స్వతంత్రంగానూ ప్రవర్తించడం చూస్తూంటె మీకిది మొదటి రొమాన్స్ కాదని స్పష్టంగా తెలస్తూనేవుంది."

తనమాటలకు తనే సంతోషించింది రాధ. అతన్ని దెబ్బగొట్టడంలో ఒకవిధమైన ఆనందం వున్నదన్న విషయం ఆమెకు తట్టింది. ఈ చిత్రమైన ఆనందంతోబాటు ఆమె ఆత్మవిశ్వాసం, ధైర్యంకూడా ఎక్కువ కాసాగాయి. ప్రకాశం మౌనం వహించడం చూసి.

"ఎందుకు మౌనం వహించారు?" అని కొంటెగా ప్రశ్నించింది.

"మన కథంతా ఇప్పుడే ఎందుకు తెలియాలి అని ఊరుకున్నా......"

"పెళ్లి చేసుకునే అమ్మాయికి తన కాబోయే భర్తనుగురించి అంతా తెలిసివుండడం మంచిది కాదూ?"

"అదంతా తెలుసుకోవడానికి ప్రయత్నిస్తే పెళ్లి ఆగిపోయే ప్రమాదంకూడా లేకపోలేదు."

అతని మాటలవెనక దాగివున్న గూఢార్థాన్ని తెలుసుకోవాలనే కుతూహలం కలిగిందామెకు.

"అయినా వెనకటి రహస్యాలన్నీ దాచిపెట్టుకుని ఏమీ ఎరగనట్టు కృత్రిమంగా జీవించడంలో ఏం అర్థంవుంది.?"

"అయితే నిజంగా చెప్పాలా?"

"చెప్పొద్దా?"

"సరే. అట్లయితే, నాగురించి నీకంతా చెప్పేస్తాను. మరి ఆ తరువాత నీ విషయాలు నువ్వు చెప్పాలి. సరేనా?"

"అలాగే!"

ప్రకాశం చెప్పసాగాడు : మొదటిది, నువ్వనుకున్నంత అందగాడినికాను. ఏదోకాస్త ఎర్రగా బుర్రగా వున్నానంతే. పైగా మంచిబట్టలు తొడుక్కుంటాను కాబట్టి కాస్త అందంగా కనుపిస్తానేమో! నా ఆరోగ్యంకూడా ఏమంత బాగుండదు. చిన్నప్పుడు నాలుగైదేళ్లు ఉబ్బసంతో బాధ పడ్డానుకూడా. రెండవది, నువ్వనుకున్నంత తెలివి గలవాణ్నికూడా కాను. ఏదో నాలుగుపరీక్షలు ప్యాసయినంతమాత్రాన నేనే తెలివిగలవాణ్నని చెప్పుకోను. అసలు నా తెలివితేటలమీద నాకే నమ్మకంలేదు. మూడవది, నా ఇదివరకటి జీవితం. దాన్ని ఎలా చెప్పాలో తెలియటంలేదు. మానవజీవితమన్న తరువాత యవ్వనారంభదశలో అలాంటి సంఘటనలు జరుగకమానవు. నేను కాలేజీలో చదువుకునేటప్పుడు ఒక అమ్మాయిని ప్రేమించాను. ఆమెకూడా ప్రేమించింది. కాని బి.ఏ. పరీక్షలయిన తరువాత ఆమె తన వూరు వెళ్లిపోయింది. మళ్లీ మేము కలుసుకోలేదు....నేను ముందే చెప్పినట్టు వయసు అలాంటిది.... ఇందులో ఏమన్నా తప్పుంటే క్షమించాలి రాధా! ప్రేమవున్నచోట క్షమాగుణంకూడా వుంటుంది. గతాన్ని విస్మరించి, కొత్త జీవితం సృష్టించుకోవడంలోనే వుంది ఆనందమంతా."

తన మాటలు ఆమెలో ఎలాంటి పరిణామం కలగజేశాయో తెలుసుకోవడానికి ఆమె మొహంలోకి చూశాడు ప్రకాశం.

"ఫరవాలేదు. కథ అల్లడంలో మంచి నేర్పు చూపించారు. ఇదంతా మీరు ముందే ఆలోచించి పెట్టుకున్నారన్నమాట!"

"పోని అలాగే అనుకో....ఇహ నీ కథ ప్రారంభించు."

"నాదా? నాకు కథేలేదు...." రాధకు కాస్త చిన్నతనమనిపించింది. తనదికూడా ఓకథుంటె ఎంత బాగుండేది? అతనిలో కుతూహలాన్ని రేకెత్తించే సంఘటనలేవీ తన పద్దెనిమిదేళ్ల జీవితంలో తటస్థపడలేదు. ఇప్పుడెలా? పోని ఒక కట్టుకథ కల్పించి చెబుతేనో?.... 'నేను చిన్నప్పుడు పక్కింటి రాముతో చాలాస్నేహంగా వుండేదాన్ని. పెద్దదాన్నయినతరువాత అతన్నే వివాహం చేసుకోవాలనుకున్నానుకూడా....' ఛీ! వద్దుబాబూ! అంతా వట్టి అబద్ధం.

పోనీ ఇంకోలా చెబుతే? 'మా క్లాస్‌మేటు ఒకతను నాకొక ప్రేమలేఖ వ్రాశాడు. దానికి నేను బాగా చివాట్లుపెడుతూ జవాబు వ్రాశాను. అతను వ్రాసిన లేఖను ప్రిన్స్‌పాల్‌గారికి చూపించాను. దాంతో అతనికి కోపంవచ్చి ఒకరోజు దారిలోనన్ను...' ఛీ! ఇది మరీ ప్రమాదానికి దారితీయవచ్చు.

"ఇంతవరకూ నా జీవితంలో చెప్పుకోతగ్గ


ఐ టెక్స్

(కాటుక)

శాస్త్రీయంగా

తయారైనది

అరవింద్

బిందీ

కుంకుమ చాదు




6 ఆకర్షణీయమైన రంగులలో లభించుచున్నవి

అరవింద్ లేబరేటరీస్

పి. బి. 1415, మద్రాసు-17.

తెలంగాణా జిల్లాలకూ హైదరాబాదుకూ మినహా ఆంధ్రప్రదేశ్‌కు ఏజెంట్లు:

ప్రగతి ఏజెన్సీస్,

పులిపాటివారి వీధి, విజయవాడ-1.

మీరు

ఉబ్బసముతో

బాధపడుతూ

ఉంటే

ఎఫాజోన్

వాడండి




తయారీ మరియు పంపకపు దారులు:

జె.ఎల్. మోరిసన్, సన్ అండ్ జోన్స్

(ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

బొంబాయి . కలకత్తా . మద్రాసు . ఢిల్లీ

JMEY-1-TEL

అద్భుతమయిన పనితనము!
ఆశ్చర్యకరమగు తక్కువ ధర!

## "అక్వా" రేడియోలు

**Model SS-369**
*"Srinivas"*
* ఐదు నోవల్ వాల్వులు
* మూడు బ్యాండ్లు. ఆల్ వేవ్
* 6" హెవీ డ్యూటీ P.M. స్పీకరు
* అందమైన రోజ్వుడ్ క్యాబినెటు
* Operates on 220-250 volts AC
* ధర : రు. 175-00 మాత్రమే.
(ఎక్సైజు, పన్నులు అదనం)

**Model VJ-999**
*"Alankar"*
* ఆరు నోవల్ వాల్వులు
* మూడు బ్యాండ్లు. ఆల్ వేవ్
* 6" × 4" హెవీ డ్యూటీ స్పీకరు
* రెండు డ్యూయల్ కంట్రోల్స్
* అందమైన వినీర్ రోజ్వుడ్ క్యాబినెటు
* Operates on 220-250 volts. AC
* ధర : రు. 245-00 మాత్రమే.
(ఎక్సైజు డ్యూటీ, పన్నులు అదనం)

*Sole Distributors :—* HERSCHEL & COMPANY,
3rd line, Arundelpet, GUNTUR-2.




డాక్టర్ జాన్సన్స్
చవనామృతము
అందరికి టానిక్కు
బాలరక్ష
పిల్లల ఆరోగ్యముకు
ఏజంట్లు: లక్ష్మీనారాయణ కంపెనీ
కాకినాడ

కోరువారికి
నూచీపత్రములు
పంపుదుము.
★
స్టాకిస్టులు
కావలెను
★
లక్ష్మీనారాయణ
కంపెనీకి
వ్రాయండి.

### వివిధ పట్టణములలోని స్టాకిస్టులు

| | | | |
|---|---|---|---|
| హైదరాబాదు — | శ్రీ డి. జి. ఫరేక్ అండ్ కో | బెజవాడ — | శ్రీ చంద్రమౌళేశ్వర్ & కో |
| విశాఖపట్నం — | ,, బి. కుచేలరావుగారు | ,, — | ,, విజయలక్ష్మి ఆయుర్వేదిక్ స్టోర్సు |
| విజయనగరం — | ,, విజయా మెడికల్ సిండికేట్ | ,, — | ,, సూర్యా మెడికల్ స్టోర్సు |
| శ్రీకాకుళం — | ,, ధన్వంతరి మెడికల్ స్టోర్సు | గుడివాడ — | ,, ప్రభాత్ మెడికల్ స్టోర్సు |
| అనకాపల్లి — | ,, టి. వెంకటస్వామి సన్సు | బందరు — | ,, మారుతీ స్టోర్సు, రాబర్ట్సన్‌పేట |
| శృంగవరపుకోట — | ,, శ్రీనివాస మెడికల్ స్టోర్సు | గుంటూరు — | ,, పద్మ ఏజన్సీస్ |
| పిఠాపురం — | ,, లక్ష్మీనారాయణ మెడికల్ స్టోర్సు | బాపట్ల — | ,, సుభా మెడికల్ స్టోర్సు |
| సామర్లకోట } పెద్దాపురం } | ,, కె. వీరభద్రరావు & సన్సు ,, | దుగ్గిరాల — | ,, విశ్వనాథ మెడికల్ స్టోర్సు |
| రాజమండ్రి — | ,, ఈశ్వరదాస్ అండ్ కో | పొన్నూరు — | ,, ప్రభాత్ మెడికల్ స్టోర్సు |
| చింతలపూడి — | ,, శ్రీరామా మెడికల్ హాల్ | నిడుబ్రోలు — | ,, భవాని మెడికల్ స్టోర్సు |
| కొవ్వూరు — | ,, ధన్వంతరి ఆయుర్వేదస్టోర్సు | తెనాలి — | ,, సారథీ మెడికల్ స్టోర్సు |
| ఏలూరు — | ,, సాంబశివ మెడికల్ స్టోర్సు (ఏజన్సీస్) | రేపల్లె — | ,, కొమ్మూరి నర్సయ్య & సన్సు |
| నర్సాపురము — | ,, జి. కామేశ్వరరావుగారు | చిలకలూరిపేట — | ,, విజయా మెడికల్ స్టోర్సు |
| | | నెల్లూరు — | ,, పి. దొరస్వామి అండ్ సన్ |

## కాబోయే భార్య నేర్పిన గుణపాఠం

సంఘటనలేదీ జరగలేదు. అలా జరగాలని నేను కోరుకోలేదు కూడాను. ఇప్పుడు పెళ్ళిచేసుకున్నా అదొక చెప్పుకోతగ్గ సంఘటనగా నాకు తోచడం లేదు. మీరు వచ్చి నన్ను చూశారు. మా తల్లి—తండ్రులకు మీరు నచ్చారు. నన్ను ఒప్పించారు. అంతే. అయినా ఏమీ ఎరుగని నన్ను మీరెలా ఒప్పుకున్నారో భగవంతుడికే తెలియాలి....."

"నువ్వు ఏమీ ఎరుగనిదానివే అయినా నాతో ఇంత ధైర్యంగా మాట్లాడుతున్నావుకదూ! పెళ్ళికి ముందే ఒకరి భావాలొకరు తెలుసుకోవడం మంచిది. అప్పుడే జీవితం సుఖప్రదమవుతుంది."

"అయినా మనమధ్య 'ప్రేమ' ఎలా వచ్చిందో నాకర్థం కావడంలేదు." అంది రాధ మళ్ళీ.

ప్రకాశం మాటిమాటికీ ఉపయోగించే ఆ 'ప్రేమ' ఏమిటో రాధకు చచ్చినా బోధపడడంలేదు. 'ప్రేమ' అనేది అతని ఊహాగానమో, లేక అది ఒక భ్రమో తెలియదు. పెళ్ళికి ప్రేమ చాలా ముఖ్యం అనే తత్వంగల అతను తనిప్పుడు పెళ్ళిచేసుకోబోతున్నాడు కనుక కాబోయే భార్యమీద తనకు ప్రేమ ఉండితీరాలి అన్న భావం పెంపొందించుకున్నాడేమో? అలా గనుక అతను భావిస్తే అది అతని భ్రమే అనుకోవాలి. నిజస్థితిని ఎదుర్కోలేక దానికి 'ప్రేమ' అనే బురఖా తొడుగుతున్నాడు. రాధకు ఇదంతా స్పష్టంగా తెలిసిపోయింది. ఎలాగయినా అతని అభిప్రాయాన్ని మార్చాలనే ఉద్దేశంతో, "నిజం చెప్పాలంటె మీమీద నాకు రవంతయినా ప్రేమలేదు" అని ప్రకాశంవైపు పరీక్షగా చూసింది.

అతని మొహంలో రంగులు మారాయి. కోపం, ఉక్రోషం పొంగివచ్చాయి. కాస్త బిగ్గరగా చెప్ప సాగాడు.

"అయితే మరి నన్ను పెళ్ళిచేసుకోవడానికి ఎందుకొప్పుకున్నావ్? మీ తల్లి తండ్రులు కూడా నిన్నేమీ బలవంతపెట్టలేదే? నీ అంతట నువ్వే ఒప్పుకున్నావుగా! నీకు ఇష్టం లేకపోతే ముందే చెప్పి ఉండాల్సింది. మొదట ఒప్పుకుని ఇప్పుడు నన్నిలా అవమానపరచడం ఏం న్యాయం? పోనీ ఇప్పటికైనా స్పష్టంగా చెప్పేసెయ్యి. వెంటనే పెళ్ళి ఏర్పాట్లన్నీ ఆపు చేయిస్తాను......"

ఈ మాటలు కూడా ఆమెమీద పనిచేయలేకపోయాయి. అతను ఇష్టం వచ్చినంతసేపు మాట్లాడనీ అని వూరుకుంది రాధ.

"ఊ......నీ మనసులోని మాట స్పష్టంగా చెప్పేసెయ్యి"

"నీ కాదు, 'మీ' అనండి"

"హాఁ! మీ మనసులోని మాట స్పష్టంగాచెప్పండి" కోపం పట్టలేక అరిచాడు ప్రకాశం.

"మిమ్మల్ని పెళ్ళిచేసుకోవడానికి ఇష్టంలేదని ఎవరన్నారు? ఇప్పటికీ మిమ్మల్ని పెళ్ళాడడం నాకిష్టమే.. మీ రంత కోపం తెచ్చుకోవాల్సిన అవసరం లేదు. మిమ్మల్ని ప్రేమించటం లేదంటే మీకెందుకంత

కోసం? మిమ్మల్ని చూడగానే మీతో కాస్సేపు మాట్లాడగానే ప్రేమించాలనే రూల్సు ఏమైనా ఉందీ?"

ప్రకాశం పొంగివస్తున్న కోపాన్ని అణచిపెట్టుకుని మౌనంగా కూర్చున్నాడు. అతను మాట్లాడకపోవడం చూసి రాధకు ఏమిటోలా అనిపించింది. 'పాపం! తన మాటలు అవమానకరంగా తోచాయేమో అతనికి. అతని స్వాభిమానం దెబ్బతిన్నదేమో! ఏది ఎలాగయినా అతన్నిప్పుడు సమాధానపరచవలసిన బాధ్యత తన మీదుంది' అనుకుంది రాధ.

"మీరేదో ఒకరినొకరు అర్థం చేసుకోవడం అన్నారే, అందులోనుంచి ప్రేమ ఉద్భవించవచ్చు నంటారా?......"

అతనేదో చెప్పడానికి ప్రయత్నిస్తున్నాడని పసి గట్టిన రాధ తన మాటనంతటతో ఆపేసింది.

ప్రకాశం చెప్పసాగాడు:

"ఇదుగో చూడండీ, మీ గురించి నేను ఊహించు కున్నదే వేరు. మనం వివాహం చేసుకోవడాని కొప్పు కోవడం పొరపాటేమోననిపిస్తోంది ఇప్పుడు. అయినా తప్పంతా నాదే. తొందరపడి పిచ్చిగా ప్రవర్తించాను. క్షమించాలి......ఉత్తి పుణ్యానికి మిమ్మల్ని ఇబ్బంది పెట్టాను. ఇహ మీ తల్లి—తండ్రులకూ, మా వాళ్లకూ, స్నేహితులకూ ఏమి చెప్పాలో, ఎలా చెప్పాలో తెలియటంలేదు. సరే, అయిందేదో అయి పోయింది. ఇహ పదండి పోదాం. నేను మీపట్ల పిచ్చిగా ప్రవర్తించినందుకు దయచేసి క్షమించండి......మనం ఒకరి కొకరు తగము" అంటూ లేచాడు.

రాధకు జాలేసింది. "అనవసరంగా మీరంత బాధ పడకండి" అంటూ తను కూడా లేచింది.

ఇద్దరూ బయలుదేరారు. చాలాసేపు మౌనం గానే గడచిపోయింది. రాధ మనసులో అతనిపట్ల సానుభూతి జనించనారంభించింది. అతని బాధను ఊహించడానికి ప్రయత్నించింది. తను కొన్ని రోజుల క్రితం చూసిన సినిమాలోని కథానాయకుడు గుర్తు కొచ్చాడు ఆమెకు. తన ప్రేమ భగ్నమయినందుకు విలపిస్తూ, విషాదగీతం ఆలాపిస్తున్న ఆ నాయకుడి స్థానంలో ప్రకాశాన్ని ఊహించుకునేసరికి ఆమెకు నవ్వు వచ్చింది.

"మీ రిహ ఇంటికెళ్ళి మీ ప్రేమ భగ్నమయిపోయిం దని విలపిస్తూ కూర్చుంటారు కాబోలు" అంది నవ్వుతూ.

"ఛ! నేనేం అంత పిచ్చివాణ్ణికాను"

"ఏం? మీరే అన్నారుగా, నన్ను చూసినక్షణానే నామీద ప్రేమ ఏర్పడిందని? అయితే అదంతా అబద్ధ మన్నమాట!"

ప్రకాశం కాస్త ఇరకాటంలో పడ్డాడు. అయినా వెంటనే సర్దుకుని, "అవును. ఒకవిధంగా చూస్తే అబద్ధమనే చెప్పాలి"

"అవునా? ఎలా?"

"ఉన్నమాట చెప్పేయనా? ఆవిధంగా చెబుతే మీరు ఇష్టపడతారని నేనలా అన్నాను. ప్రేమ అనగానే అమ్మాయిలు పడిచస్తారని అనుకున్నాను. కాని, మీరు నా ఊహను తలక్రిందులు చేసేశారు"

"అట్లయితే మా నాన్నగారి డబ్బుచూసికదూ మీరు నన్ను పెళ్లాడడానికి అంగీకరించారు?"

"ఒకవిధంగా అది నిజమే. మీ గురించి ఏమీ తెలియనప్పుడు మీతో పెళ్ళికి ఒప్పుకోవడానికి కారణం అంటూ ఉండొద్దూ? బహుశా మీ నాన్నగారికి అంత ఆస్తి లేకపోయివుంటే, నేను అంతగా ఇష్టపడి ఉండేవాణ్ణి కానేమో! అప్పుడు ఈ పరిస్థితి కూడా ఏర్పడేదికాదు"

"అసల్కు ఈ గొడవకంతటికీ మూలకారణం నేను కదూ?"

"అబ్బే అలా అనకండి. దీనికంతా నా తొందరపాటే కారణం......"

అంతలో తమ పక్కగా నడచివెళ్తున్న స్త్రీమీద పడింది రాధ దృష్టి. ఆ స్త్రీ ఒక పసిబాలుణ్ణి చెయి పట్టుకుని నడిపిస్తోంది. ఆ దృశ్యంచూసిన రాధకు మనసులో ఒక వూహ తట్టి, "అదుగో అటుచూడండి ఆ అబ్బాయి పడుతున్న అవస్థ. పాపం! ఏడాదయినా పూర్తిగా నిండని ఆ అబ్బాయి నడవడానికి ఎంత ఇబ్బంది పడుతున్నాడో? అయినా ఆ తల్లి వాడిని ఉత్సాహంగా నడిపించుకెళ్తోంది"అంది ప్రకాశంతో.

ఆ దృశ్యాన్ని, ఇప్పటి అతనిస్థితినీ పోల్చిచూసుకుం దామె. ప్రకాశం మాట్లాడకుండా నడుస్తున్నాడు. ఉన్నట్టుండి, "నా కళ్ళు తెరిపించినందుకు మీకు ధన్య వాదాలు. ఈ విషయం మీ తల్లి—తండ్రులతో మీరే చెప్పండి. అక్కడి కొచ్చేందుకు నాకు ధైర్యం చాల టంలేదు. కావాలంటే ఉత్తరంద్వారా నా అసమ్మతిని తెలియజేస్తాను...... మీ పరిచయం కలిగినందుకు చాలా సంతోషం."

అతని మాటల్లో పశ్చాత్తాపం ధ్వనించింది.

"నిజంగానా? కాని నా పరిచయం మీ కింకా పూర్తిగా కలగలేదు" రాధ చిరునవ్వునవ్వి, కొంటెగా చూస్తూ అంది.

"మనిద్దరి పరిచయం ఇప్పు డిప్పుడే ప్రారంభ మవుతోంది......రేపు ఇదేవేళకు మా ఇంటికి రాగ లరా?" అంది మళ్ళీ.

"అంటే?" తెల్లబోయి అడిగాడు ప్రకాశం.

"అది అంతే. తప్పకుండా వస్తారుకదూ?"

"మీరంటున్నదేమిటో నా కర్థం కావటంలేదు"

"ఇందులో అర్థం చేసుకోవలసినదేమీలేదు...... నేను మీకోసం ఎదురు చూస్తూంటాను. తప్పకుండా రావాలి......ఇహ మీరు వెళ్లొచ్చు."

"మీ ఇంటిదాకా రమ్మంటారా?"

"అవసరంలేదు. ఇక్కడినుంచి ఐదు నిమిషాల్లో వెళ్ళిపోవచ్చు. మా వాళ్లకు చెప్పవలసినదంతా నేను చెప్పగలనులెండి" అని నవ్వుతూ మళ్ళీ అంది రాధ.

"రేపు తప్పకుండా వస్తారుకదూ?"

దిమ్మెరపోయి చూస్తున్న ప్రకాశం చేతిని తన చేతిలోకి తీసుకుని, మెల్లిగా నొక్కి చిరునవ్వు నవ్వు తూ, అతని కళ్ళల్లోకిచూసి, "బై......బై!" అనేసి ఇంటికేసి గబగబా నడవసాగింది రాధ. కాని, వెళుతూ వెళుతూ వెనక్కి తిరిగిచూడకుండా ఉండలేకపోయింది.

లైటు స్తంభందగ్గర ఆశ్చర్యంతో కళ్ళు పెద్దవి చేసుకుని చూస్తున్న ప్రకాశం ఆమెకు అతి మనో హరంగా కనుపించాడు. ★


శ్రీబాలాంజనేయ ప్రశ్న

సంతానము, రోగములు, గ్రహచారములు, వివాహం, పారిపోయిన పశువులు, మను ష్యులయొక్క ఆచూకీ, దొంగిలించిన సొమ్ము, విడిపోయినభార్య మీరు కోరిన 5 ప్రశ్నలకు వెంటనే వ్రాసి పంపగలను. రూ 2 ఎం.ఓ. చేయండి. నెలలవారీగా 12 నెలలకు 1 సంవత్సరం జాతకము రూ 2. పూర్తి పేరు, జాబు వ్రాసిన టైము తెలిపిన చాలును.

హనుమాన్ జ్యోతిషాలయము,
10వ లైను,అరండల్ పేట, గుంటూరు2.

క్యాలెండర్లు

నాణ్యమైన ఫోటో ఆఫ్‌సెట్ క్యాలెం డర్లకు మమ్ము సంప్రదించండి. క్యాలెం డరు బొమ్మలను క్యాలెండరు మ్యాను ఫ్యాక్చరర్లకు, ప్రింటర్లకు ప్రత్యేక ధరలకు సప్లయి చేయుదుము.
మంచికమీషను పై పని చేయుటకు సమర్థులైన ఏజంట్లు కావలెను. వ్రాయండి.

AJANTA ARTCALENDAR Mfg.Co
P. B. 255, MADRAS—1.
or P. B 962, Calcutta-1.

